క్లుప్తంగా

ముకుందాపురంలో సీసీ కెమెరాల ఏర్పాటు



ముకుందాపురంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామపంచాయతీ పరిధిలోని పాత ముకుందాపురంలో వికారాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తన స్వంత నిధులతో రూ.1.5లక్షలతో పలు కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. గ్రామంలోని 12కూడళ్లలో 25కి పైగా కెమెరాలను ఏర్పాటు చేశారు. కోటిరెడ్డి అమ్మమ్మగారి ఊరైన ముకుందాపురంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఏప్రిల్ మొదటి వారంలో జిల్లా ఎస్పీ ప్రారంభించనున్నట్లు సమాచారం.

చలివేంద్రం ఏర్పాటు



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దాత

చిలుకూరు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గురువారం గ్రామానికి చెందిన బాలేబోయిన గురవయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు బాలేబోయిన రవి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండాకాలం పూర్తి అయ్యేంత వరకు చలివేంద్రాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బెల్లంకొండ కనకయ్య, పిల్లుట్ల కృష్ణయ్య, బొడ్డు కాశయ్య, కొండా శ్రీరాములు, కొండా రాంబాబు, కొండా సతీష్, పుల్లయ్య, గోపి, మాధర్, అజయ్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న అన్నెం అంజిరెడ్డి కుటుంబ సభ్యులు

కోదాడరూరల్ : మండల పరిధిలోని ఎర్రవరంలో నూతనంగా నిర్మిస్తున్న దూళ్లగుట్ట శ్రీబాల ఉగ్రనారసింహ ఆలయ నిర్మాణానికి మండలంలోని రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు అన్నెం పెద్ద అంజిరెడ్డి కుటుంబ సభ్యులు రూ.5,116వేల విరాళం గురువారం అందజేశారు. ఆలయ నిర్మాణానికి తనవంతుగా సహాయం చేసినట్లు, ప్రతిఒక్కరూ సహకరించి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించుకుందామన్నారు. కార్యక్రమంలో రామసీతమ్మ, అన్నెం మాధవరెడ్డి, వేమూరి వరదారావు, రాంబాబు, వెంకటేశ్వర్లు, రామయ్య, గుర్వయ్య ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న దాతలు

మునగాల : మండల కేంద్రంలోని ట్రినిటీ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో గురువారం చార్లెస్ హోమ్ అనాథ ఆశ్రమం వ్యవస్థాపకుడు బ్రదర్ జాటోత్ డేవిడ్‌రాజు పదోతరగతి 26మంది విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలన్నారు. కార్యక్రమంలో బెతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బిషప్ దుర్గం ప్రభాకర్, పాఠశాల డైరెక్టర్ ముల్లంగి జానికివనజ, ప్రిన్సిపాల్ ముల్లంగి జాకబ్‌రాజు, పాస్టర్ సుందర్‌రావు, ప్రైవేట్ ఉపాధ్యాయ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అమరోజు సైదులు, మాదుగుల రాహుల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐకమత్యంతో దేవుడి సేవలో తరించాలి



ఫిలిప్పీన్స్ దేశ దైవసేవకురాలు జోష్‌వీనాను సన్మానిస్తున్న సర్పంచ్ శ్రీనివాసరెడ్డి

మఠంపల్లి : సమాజంలోని ప్రతిఒక్కరూ ఐకమత్యంతో జీవిస్తూ దేవుడి సేవలో తరించాలని ఫిలిప్పీన్స్ దేశానికి చెందిన దైవసేవకురాలు జోష్‌వీనా, స్థానిక సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మఠంపల్లిలో జరుగుతున్న క్రైస్తవుల కూడిక ప్రార్థనలలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం దైవసేవకురాలైన పిలిప్పీన్ దేశానికి చెందిన అతిథి జోష్‌వీనాను సర్పంచ్ శ్రీనివాసరెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో పాస్టర్ మార్టిన్‌లూథర్, స్థానికులు పాల్గొన్నారు.

కనుల పండువగా రాములోరి కల్యాణం



మఠంపల్లిలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



నేరేడుచర్లలో కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే సైదిరెడ్డి- రజిత దంపతులు

హుజూర్‌నగర్ : చింతలపాలెం మండలం నక్కగూడెంలో గురువారం నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఉత్తమ్‌ను శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో పూజారులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

దొండపాడులో..

మండలంలోని దొండపాడు దళితవాడలోని రామాలయంలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు అన్నదానాన్ని ప్రారంభించారు.

హుజూర్‌నగర్‌లో..

పట్టణంలోని పలు వీధుల్లో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని పూజారులు శాస్త్రోక్తంగా జరిపించారు.

మఠంపల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసీతారాముల కల్యాణోత్సవాలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన కల్యాణంలో ఎంపీ ఎస్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆయనను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అదే విధంగా మండలంలోని రఘునాథపాలెంలో శ్రీకోదండరామస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఘనంగా సన్మానించి అర్చకులు ఉత్తమ్‌ను ఆశీర్వచనం అందించారు. అదేవిధంగా స్థానికంగా రాత్రి జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ ప్రభ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రఘునాథపాలెంలో హిందువులు, ముస్లింలు కలిసి శ్రీరామనవమి వేడుకలు జరుపుకోవడం మొదటి నుంచి వస్తున్న సంప్రదాయంగా గుర్తుచేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కాగా మఠంపల్లి వేడుకల్లో ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు పాల్గొని అన్నదానం ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని పెదవీడు, లాలితండా, చౌటపల్లి, బక్కమంతులగూడెం, అల్లీపురం, గుండ్లపల్లి, యాతవాకిల్ల తదితర గ్రామాలు, తండాల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

గరిడేపల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని కల్మలచెరువు, గరిడేపల్లి దేవాలయాల్లో జరిగిన కల్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి- రజిత దంపతులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెండెం శ్రీనివాస్, ఎంపీపీ పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్, వైస్‌ఎంపీపీ ప్రమీల వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, సర్పంచ్ సీతారాంరెడ్డి, రంగనాథ్, రాములయ్య, రాము, వీరయ్య, ఆంజనేయులు, పూజారులు సుదర్శనం శ్రీనివాసచార్యులు, రామాంజనేయచార్యులు, ఓరుగంటి వీరస్వామి, శ్రీరంగం కవిత, నాయకులు, భక్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో గురువారం శ్రీరామనవమి వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయాల్లో శ్రీరాముడు కల్యాణం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



హుజూర్‌నగర్ : అన్నదానం ప్రారంభిస్తున్న బొబ్బా భాగ్యరెడ్డి



మునగాలలో ఎస్‌ఐ లోకేష్ దంపతులు



గరిడేపల్లి : కల్యాణంలో పాల్గొన్న గ్రామస్తులు

మునగాల : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వివిధ వర్గాల ప్రజలు వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మునగాలలోని రామాలయంలో ఎస్‌ఐ లోకేష్ దంపతులు పీటలపై కూర్చొని కల్యాణాన్ని నిర్వహించారు. మండలంలోని ఆకుపాములలో యువచైతన్య యూత్, రామాలయం యూత్ ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేశారు. అదే విధంగా కలకోవ, ముకుందాపురం గ్రామాలలో కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో 2వేల మందికి నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ కొంపెల్లి సుజాత, ఎంపీటీసీ గన్నా భవానీ ప్రారంభించారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురం, వేపలసింగారం, బూరుగడ్డ గ్రామాల్లో గురువారం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేపలసింగారంలో సామల జైపాల్‌రెడ్డి ఫౌండేషన్, బూరుగడ్డ శివాలయం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ సామల జైపాల్‌రెడ్డి శోభారాణి దంపతులు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

అనంతగిరి : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కోదండరామస్వామి ఆలయంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, యశోద హస్పిటల్స్ అధినేత గోరుగంటి దేవేందర్‌రావు జయశ్రీ, దంపతులు, కన్మతరెడ్డి శశిధర్‌రెడ్డి దంపతులు, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శ్రీరీషలక్ష్మీనారాయణ దంపతులు, జెడ్పీటీసీ కొణతం ఉమాశ్రీనివాసరెడ్డి పాల్గొని పూజలు చేశారు. వాయిలసింగారంలో మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, ఎంపీపీ వెంకటేశ్వరరావు పాల్గొని శ్రీసీతారాములకు పూజలు చేశారు. వివిధ గ్రామాల్లో జరిగిన వేడుకల్లో దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ మహేందర్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు వెంకటేశ్వరరావు, కృష్ణారెడ్డి, రంగారెడ్డి, కోటేశ్వరరావు, రాజేశ్వరరెడ్డి, భూపతి, శ్రీనివాసరావు, ఈఓ వెంకటచలపతి, శంభిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : మండలంలోని అన్ని గ్రామాల్లో సీతారాముల కల్యాణం గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం విగ్రహాలను వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గురువారం శ్రీ రామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయాలు, ఆంజనేయస్వామి ఆలయాల్లో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

మోతె : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని రావిపహాడ్, అప్పన్నగూడెం, సర్వారం, హుస్సేన్‌బాద్ గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో శ్రీరామభక్తులు శ్రీరాముడి కల్యాణ మహోత్సవాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు గ్రామగ్రామాన అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

పాలకవీడు : మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలను గురువారం కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని రామాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు కల్యాణాన్ని తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం పలు ఆలయాల్లో అన్నదానం చేశారు.

కోదాడఅర్బన్ : పట్టణంలో శ్రీరామనవమి వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వైష్ణవ ఆలయాల్లో శ్రీ సీతారాముల కల్యాణాన్ని అర్చకులు కనులపండువగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతగిరి రోడ్డులో ఉన్న శ్రీ గుంటి రఘునాథస్వామి దేవాలయంలో, పట్టణంలోని జీర్ణోద్ధరణలో ఉన్న శ్రీకోదండరామ స్వామి ఆలయంలో, భవానీనగర్‌లోని వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణ తంతును అర్చకులు నిర్వహించారు. పట్టణంలోని 12, 14, 29 వార్డుల్లోని ఆలయాల్లో రుత్వికులు కల్యాణం జరిపించారు. ఆయా వార్డుల లో నిర్వహించిన కల్యాణంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, పురప్రముఖులు పాల్గొన్నారు. జీర్ణోద్ధరణ శ్రీకోదండరామస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త నాగుబండి రంగా దంపతులు పీఠలపై ఆశీనులై స్వామి వారి కల్యాణాన్ని నిర్వహించారు. శ్రీగుంటిరఘునాథస్వామి దేవాలయంలో ఆలయ అనువంశిక ధర్మకర్త, ఆలయ చైర్మన్ రంగయ్య ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు వేనేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు.

కోదాడరూరల్ : మండల పరిధిలోని పలు గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను గురువారం కనుల పండువగా నిర్వహించారు. పట్టణ పరిధిలోని తమ్మరలో గల రెండో భద్రాద్రిగా పేరొందిన శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయ ఆవరణలో సీతారాముల కల్యాణ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పూజల్లో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ తో పాటు మాజీ ఎమ్మెల్యేలు పద్మావతిరెడ్డి, వేనేపల్లి చందర్‌రావు, బీఆర్‌ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు. కల్యాణానికి కావాల్సిన తలంబ్రాలను, పట్టువస్త్రాలను అనంతగిరి మండలం కిష్టాపురానికి చెందిన కత్రం వంశీయులు అనవాయితీగా స్వామి వారికి సమర్పించారు. అదే విధంగా పట్టణంలో పలు చోట్ల శ్రీరామనవమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

నేరేడుచర్ల : మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శ్రీసీతారాముల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. నేరేడుచర్లలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద త్వరలో నిర్మించనున్న స్వామివారి ఆలయం ఆవరణ, అన్నపూర్ణేశ్వర ఆలయం, విద్యానగర్‌లో గల కోదండరామాలయం, శివాజీనగర్‌తో పాటు ప్రధాన కూడళ్లలో స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు.



కోదాడరూరల్ : తమ్మరలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లయ్య



అనంతగిరి : వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



కోదాడరూరల్ : పూజలో పాల్గొన్న శశిధర్‌రెడ్డి



చిలుకూరులో కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



నడిగూడెం : సిరిపురంలో..



పాలకవీడు : విగ్రహాలు తీసుకొస్తున్న గ్రామస్తులు



కోదాడఅర్బన్ : రఘునాథస్వామి ఆలయంలో..



మోతె : రావిపహాడ్‌లో..



హుజూర్‌నగర్‌రూరల్ : వేపలసింగారంలో..



హుజూర్‌నగర్‌లో సీతారాముల కల్యాణం..



మేళ్లచెరువు : శ్రీరామనగర్‌కాలనీలో..

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలం నక్కగూడెంలో గురువారం బీఆర్‌ఎస్‌కు చెందిన మాళావత్ సీవ్లా , మరికొందరు ఎంపీ ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎంపీ ఉత్తమ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నక్కగూడెంలో పోలీస్ కేసులు పెట్టించిన వారిని పెట్టిన వారిని మరిచిపోమని, ఇద్దరి సంగతి చూస్తామన్నారు. పోలీసుల వెనక దాక్కుని రాజకీయం చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. నేను కట్టించిన లిఫ్ట్‌ను బాగుచేయించే పరిస్థితి లేదని, కొత్త లిఫ్ట్ వస్తే కమీషన్‌లు వస్తాయని కొత్త లిఫ్టల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. కేసీఆర్ అధికారంలోకి వస్తే ఈ లిఫ్టలన్ని ప్రభుత్వం నడిపిస్తుందని చెప్పిండు, మరమ్మతులు వస్తే చేయిస్తామని చెప్పి వాటిని మరిపోయారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దోజు శంకరాచారి, మాజీ ఎంపీటీసీ శ్యామలమ్మ అంజయ్య, నాయకులు నాగేశ్వరరావు, శ్రీను, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నేడు వెల్లటూరు లిఫ్ట్ ప్రాంతానికి కోదండరాం రాక

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని పాత వెల్లటూరు వద్ద నిర్మించనున్న లిఫ్ట్ ప్రాంతాన్ని పరిశీలించేందుకు టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం రానున్నట్లు రైతు సంఘాల నాయకులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోదండరాం రైతులకు సంఘీభావం తెలిపి భూనిర్వాసితులతో మాట్లాడతారని రైతులు హాజరుకావాలని పేర్కొన్నారు.

పార్టీ కార్యక్రమాలకు హాజరుకాకపోవడం తగదు

మోతె : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహకారంతో ఎంపీపీ, జెడ్పీటీసీ పదవులు పొంది పార్టీ కార్యక్రమాలకు హాజరుకాకపోవడం తగదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీపీ, జెడ్పీటీసీ రెండు సంవత్సరాల నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని, గతంలో రెండు దఫాలుగా పార్టీ సమావేశాలకు ఆహ్వానించినా హాజరుకాకపోవడంతో బుధవారం సిరికొండలో జరిగిన పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి వారికి సమాచారం ఇవ్వలేదన్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ ఇద్దరు ప్రస్తుతం ఏ పార్టీలో పనిచేస్తున్నారో కార్యకర్తలకు అర్థం కావడం లేదన్నారు. పార్టీ కార్యక్రమాలకు హాజరు కాకుండా ఉండటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పిట్టల నాగేష్, కారింగుల శ్రీను, దేవుల, వెంకన్న, భోజ్య, వెంకటేశం తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శీలం సైదులు

శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహాల ఊరేగింపు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని మాచారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయానికి మహాబలిపురంలో తయారు చేయించిన విగ్రహాలను గురువారం గ్రామానికి తీసుకువచ్చి గ్రామస్తులు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం విగ్రహాలను దేవాలయంలో భద్రపర్చారు. ఈ కార్యక్రమంలో విగ్రహాల దాత గ్రంధి వెంకటేశ్వర్లు, సర్పంచ్ బొల్లక సైదమ్మబొబ్బయ్య, కందిమళ్ల కరుణాకర్‌రెడ్డి, బొల్లక రామయ్య, యగ్గడి జనార్దన్, కారింగుల వెంకన్న, పేరం మధు, భూక్యా సురేందర్, బక్కయ్య, వీరబోయిన సైదులు, వెంకన్న, దేవయ్య, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'డబుల్' ఇళ్లకు డ్రా

మునగాల : మండలంలోని కోదండరామాపురం, కలకోవ గ్రామాలలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లకు డ్రా నిర్వహించనున్నట్లు మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్ జవహార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కోదాడ శివారులో ఉన్న మిల్లర్స్ అసోసియేషన్ హాల్‌లో ఉదయం 10గంటలకు కలకోవ, మధ్యాహ్నం 2గంటలకు కోదండరామాపురంలోని డబుల్ ఇళ్లకు డ్రా తీయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులు హాజరు కావాలని ఆయన కోరారు.

గిరిజన నాయకుల సన్మానం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్‌పర్సన్ దొంతగాని లక్ష్మమ్మను ఆమె కుమారుడు మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌ను పట్టణంలోని వారి నివాసంలో గురువారం గిరిజన సంఘాల నాయకులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో నగేష్‌రాథోడ్, బి.వెంకటేశ్వర్లు, తులసిరామ్, జిలేంద్రుడు, బి.నాగు, చంద, నాగు, కైలాస్ ఉన్నారు.

లోకాయుక్త తీర్పుపై స్పందించాలి



లోకాయుక్త ఇచ్చిన తీర్పును చూపిస్తున్న బషీరుద్దీన్

కోదాడఅర్బన్ : పట్టణంలోని పెద్ద మసీదు అనుగుణంగా ఉన్న దుకాణాల సముదాయాలకు లోకాయుక్త కోర్టు బహిరంగ వేలం నిర్వహణకు ఇచ్చిన తీర్పు పట్ల వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు, నాయకులు, ముస్లిం పెద్దలు స్పందించాలని సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్ కోరారు. గురువారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని పేద, మధ్య తరగతి నిరుద్యోగ యువతకు వివిధ రకాల వ్యాపారాలు చేసుకోవడానికి వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన దుకాణాలున్నా అన్యమతస్తులు దుకాణాలను ఎక్కువ మొత్తంలో కిరాయిలకు తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 25ఏళ్లుగా ఉన్న సమస్యలను కోర్టు దృష్టికి తీసుకెళ్లి 8సంవత్సరాల నేను చేసిన పోరాటంతో లోకాయుక్త వేలం వేయాలని తీర్పునిచ్చిందన్నారు. కానీ కొందరి స్వార్థం కోసం పేదల హక్కును నిర్లక్ష్యం చేస్తున్న వారిపట్ల ఇప్పటికైనా పట్టణంలోని వివిధ పక్షాలకు చెందిన వారు ముస్లిం పెద్దలు, నాయకులు స్పందించాలని, గౌరవ లోకాయుక్త కోర్టు తీర్పు అమలుకు వక్ఫ్‌బోర్డు, సంబంధిత అధికారులపై వత్తిడి తీసుకువచ్చే విధంగా చూడాలని కోరారు. పవిత్ర రంజాన్ మాసంలోనైనా పేదలకు లభించిన హక్కు అమలుకు అందరూ కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రూ.10లక్షలతో ఫంక్షన్ హాల్ నిర్మాణం



ముకుందాపురంలో ఫంక్షన్ హాల్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ కళావతి

మునగాల : మండలంలోని ముకుందాపురంలో గ్రామసర్పంచ్ పందిరి కళావతి తన స్వంత ఖర్చులు రూ.10లక్షలతో నిర్మించిన ఫంక్షన్‌హాల్‌ను గురువారం ఆమె ప్రారంభించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఖాళీ ప్రదేశంలో ఫంక్షన్‌హాల్ నిర్మించి గ్రామప్రజలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దారు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఈ ఫంక్షన్ హాల్ ఎంతగానో ఉపయోగపడనుందని సర్పంచ్ తెలిపారు. అనంతరం ఇదే ఫంక్షన్‌హాల్‌లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పనస నాగేశ్వరరావు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బోళ్ల వెంకటరెడ్డి, గ్రామపెద్దలు తాళ్లపాక సైదులు, శేఖర్‌రెడ్డి, సైదులు, శ్రీపాల్‌రెడ్డి, పాలకవర్గం పాల్గొన్నారు.

కేసీఆర్‌ను ఓడిస్తేనే పేదలకు రేషన్‌కార్డులు

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు

ఆత్మకూర్ (ఎస్) : తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో పేదలకు కనీసం రేషన్‌కార్డులు మంజూరు చేయలేదని, రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌ను ఓడిస్తేనే పేదలకు మేలు జరుగుతుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం బొప్పారం గ్రామంలో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ పథకంతో పేదలకు రూ.5లక్షల ఆరోగ్య బీమా లభిస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ పథకం కింద 1350 రకాల చికిత్సలకు దేశంలోని అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్‌లో చికిత్స చేయించుకునే అవకాశముందని.. ఈ పథకంలో ప్రజలంతా చేరాలన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలో రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేని ఈ ప్రభుత్వం అవసరమో కాదో ఆలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నవిలే లింగరాజు, సంధ్యాల సైదులు, గ్రామశాఖ అధ్యక్షుడు ఏలేటి భిక్షంరెడ్డి, మండల నాయకులు ఎడ్ల నగేష్, భాషపంగు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



బొప్పారంలో క్యాంపును ప్రారంభిస్తున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు